

# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

శనివారం 18- 04 - 2025

4 పేజీలు



## చేనేత, హస్తకళల అభివృద్ధికి సలహాదారుగా బాధ్యతలు స్వీకరించిన సుచిత్ర ఎల్ల





విజయవాడ ఏప్రిల్ 18 మనం బ్యూరో పద్మభూషణ్ అవార్డు గ్రహీత, భారత్ బయోటెక్ సహ వ్యవస్థాపకురాలు సుచిత్ర ఎల్ల చేనేత, హస్తకళల అభివృద్ధికి సలహాదారుగా శుక్రవారం విజయవాడలోని ఆప్కో భవన్‌లో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సుచిత్రా ను రెండు సంవత్సరాల కాలపరిమితితో క్యాబినెట్ హోదా లో నియమించింది. ఈ పదవిలో ఆమె రాష్ట్రంలోని చేనేత, హస్తకళా రంగాల బలోపేతానికి వ్యూహాత్మక మార్గదర్శకత్వం అందించనున్నారు. పాలసీ మార్పులపై సలహా, సుస్థిర అభివృద్ధి, మార్కెట్ ప్రాప్యత పెంపు, డిజిటల్ వేదికలు, జియోగ్రాఫికల్ ఇండికేషన్ గుర్తింపుల ప్రోత్సాహం వంటి అంశాలపై ఆమె దృష్టి కేంద్రీకరిస్తారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి పాల్గొని, సుచిత్ర ఎల్లకు శాఖ పురోగతి గురించి వివరించారు. పారిశ్రామికత రంగం లో ఆమెకు ఉన్న అనుభవం, నాయకత్వం చేనేత రంగానికి మంచి ప్రోత్సాహాన్ని అందిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం రంగాల వారీగా లక్ష్యబద్ధమైన అభివృద్ధికి నిపుణులను సలహాదారులుగా నియమించేందుకు చేపట్టిన విస్తృత ప్రణాళికలో భాగంగా సుచిత్ర ఎల్ల నియామకం జరిగింది. కార్యక్రమంలో ఆప్కో అధికారులు నాగేశ్వర రావు, కన్న బాబు, రాజా రావు తదితరులు పాల్గొన్నారు

## దమయపర్తి మురుగు డ్రైన్ పనులు పూర్తి చేస్తా

పనులను పరిశీలించిన మంత్రి రామానాయుడు.



, పాలకొల్లు, ఏప్రిల్ 18,మనం ప్రతినిధి :పాలకొల్లు పట్టణంలో రూ 14 కోట్లతో దమయ్యపర్తి మురుగు డ్రైన్ పనులకు ఎన్నికల ముందు మాటిచ్చానని.... నేడు నెరవేర్చే దిశగా జరుగుతున్నాయని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఆయన శుక్రవారం పనులను పరిశీలించారు. సంబంధిత శాఖ ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ పట్టణంలో 15 వార్డులు వర్షాకాలంలో ముంపున కు గురవుతున్నాయని, ఆయా ప్రాంతాల ప్రజలు అనుభవిస్తున్న అవస్థలను స్వయంగా చూశాను అన్నారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు గత టిడిపి ప్రభుత్వంలో నిధులు తీసుకువచ్చి పనులు మొదలు పెట్టించానని , అడుగడుగునా వైసిపి నాయకులు అడ్డు తగిలారన్నారు. ఆ తర్వాత వైసిపి అధికారంలోకి వచ్చిన రూపాయి పని జరగకపోగా టిడిపి ప్రభుత్వంలో మంజూరైన నిధులు సైతం రద్దు అయ్యాయి అన్నారు. మళ్లీ ఇప్పుడు పనులు చేపట్టేలా నిధులు తీసుకువచ్చాను అని చెప్పారు. మూడు ప్రాంతాల్లో జరిగే పనులను ఎప్పటికప్పుడు కూటమి నాయకులతో కలిసి పర్యవేక్షిస్తూ వేగవంతంగా జరిగేలా దృష్టి సారిస్తానన్నారు. ఈ కార్యక్రమంలోజీవీ, పెచెట్టి బాబు, ధనాని ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ళు లేని ప్రతీ పేదవారికి ఇళ్ళు కట్టించటమే ప్రభుత్వ లక్ష్యం

ఇళ్ళు లేని ప్రతీ పేదవారికి ఇళ్ళు కట్టించటమే ప్రభుత్వ లక్ష్య

.గృహనిర్మాణ శాఖమంత్రి పార్థ సారధి



విజయవాడ ఏప్రిల్ 18 మనం ప్రతినిధిరాష్ట్రం లో ప్రతీ పేద వాడికి అన్నీ సౌకర్యాలుతో ఇళ్ళు నిర్మించటమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమని రాష్ట్ర గృహ నిర్మాణం,సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి కొలుసు.పార్థసారధి అన్నారు.రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజంగ్ డైరెక్టర్ గా నియమితులైన ఎం.శివప్రసాద్ శుక్రవారం విజయవాడా లోని మంత్రి కాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి,పుష్పగుచ్చం అంద చేసి మంత్రి గారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియచేసారు.ఈ సందర్భంగా మంత్రి గారు గృహనిర్మాణ శాఖలోని పలు అభివృద్ధి కార్యక్రమాల పై మేనేజింగ్ డైక్టర్ తో చర్చించి దిశా నిర్దేశం చేసేరు.జూన్ నాటికి నిర్దేశించిన ఇళ్ల నిర్మాణల పురోగతని శ్రీ శివప్రసాద్ మంత్రికి వివరించేరు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇళ్ళు నిర్మాణాలు పూర్తి చేయడానికి అధికారులంతా కృషి చేస్తున్నారని,గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజేయ్ జైన్ ప్రతీ రోజు జిల్లా కలెక్టర్లు తోనూ ఇతర అధికారులు తోనూ నిత్యం సిమిక్షితున్నారని,జిల్లాలోని సంభందిత అధికారులు ఆంతా ఇళ్ల నిర్మాణల పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని మంత్రికి వివరించేరు.గృహ నిర్మాణ శాఖ పనితీరు పట్ల మంత్రి సంతృప్తి వ్యక్తం చేసేరు.

### ఘనంగా జన్మదిన వేడుకులు

రాష్ట్ర మంత్రి జన్మ దిన వేడుకులు ఘనంగా జరిగాయి

మంత్రి కొలుసు.పార్ధ సారధి జన్మ దిన వేడుకులు ఘనంగా జరిగాయి.హైదరాబాద్ నుంచి గన్నవరం విమానాశ్రయానికి వచ్చిన మంత్రికి ఘన స్వాగతం లభించింది.ఉమ్మడి కృష్ణా జిల్లాలు,పశ్చిమ గోదావరి జిల్లాల నాయుకులు,అధికారులు,కార్యకర్తలు,వివిధ వర్గాల ప్రజలు మేళా తాళటుతో మంత్రికి ఘన స్వాగతం పలికారు.

### ప్రముఖులు శుభాకాంక్షలు

### విదేశీ పర్యటనలో ఉన్న రాష్ట్ర ముఖ్య మంత్రి

నారా.చంద్రబాబు నాయుడు,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా.లోకేష్,రాష్ట్ర మంత్రులు,పార్లమెంటు సభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్,ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజేయ్ జైన్,రాష్ట్ర సమాచార డైరెక్టర్ హిమాన్ష్ శుక్ల శాసన మండలి సభ్యులు,శాసన సభ్యులు,పార్టీ నాయుకులు,మంత్రి గారికి అభినందనలు తెలియచేశారు

## విపత్తు సమయాల్లో ఫైర్ సిబ్బంది సేవలు అమోఘం

ట్రెండ్ సెట్ మాల్ లో ఫైర్ సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహణ

ఫైర్ విభాగంలో అవసరమైన కొత్త వాహనాలు కొనుగోలు చేశాం

కొత్త టెక్నాలజీ ద్వారా ఫైర్ ప్రమాదాలు నివారణకు చర్యలు

వంగలపూడి అనిత, హోమ్ శాఖ మంత్రి





విజయవాడ ఏప్రిల్ 18 మనం బ్యూరో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో ట్రెండ్ సెట్ మాల్ లో శుక్రవారం మాకు డ్రిల్ నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ రాష్ట్రాన్ని అగ్ని ప్రమాద రహితంగా మార్చడమే లక్ష్యం గా పెట్టుకున్నామన్నారు. అందులో భాగంగా మాల్స్ లో అనుకోని రీతిలో అగ్ని ప్రమాదాలు సంబవిస్తే ఏ విధమైన చర్యలు తీసుకోవాలనే విషయంపై ఫైర్ సిబ్బంది ఆధ్వర్యంలో ఈ రోజు మాక్ డ్రిల్ నిర్వహించటం జరిగిందన్నారు. అనుకోని అగ్ని ప్రమాదాలు జరిగితే ఎలా వ్యవహరించాలనే విషయంపై ప్రజల్లో అవగాహన కల్పించటానికే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఏప్రిల్ 14 నుంచి 20 వరకు దేశవ్యాప్తంగా అగ్నిమాపక వారోత్సవాలు జరుగుతుంటాయన్నారు. ఇందుకు కారణం 1944 ఏప్రిల్ 14 న ముంబాయి ఓడరేవులో అతిపెద్ద అగ్ని ప్రమాదం జరిగిందన్నారు. అందులో 66 మంది అగ్నిమాపక సిబ్బంది చనిపోవటం, 87 మంది సిబ్బంది గాయాలపాలవటం జరిగిందన్నారు. అమరవీరుల జ్ఞాపకార్థంగా ఈ వారోత్సవాలు జరుపుకుంటున్నారన్నారు. వారం రోజులపాటు అగ్ని ప్రమాదాలపై వివిధ కార్యక్రమాలు ఫైర్ సిబ్బంది నిర్వహిస్తున్నారన్నారు. 2025 కి అగ్ని సురక్షిత భారతదేశం తయారు కావాలనే ముఖ్య సందేశంతో ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. అగ్ని మాపక సిబ్బంది సేవలు ఎనలేనివని, ఎక్కడ అగ్ని ప్రమాదం జరిగినా అగ్నిమాపక సిబ్బంది తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ముందు వరుసలో ఉంటూ ప్రజల ఆస్తులను, ప్రాణాలను కాపాడతారన్నారు. విజయవాడ వరద సమయంలో 2 వేల ఇళ్లను ఫైర్ సిబ్బంది 150 ఫైర్ ఇంజన్లతో ఇళ్లను, రోడ్లను శుభ్రం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఫైర్ విభాగం ఆధునికీకరణకు రూ. 250 కోట్లు కేటాయించామన్నారు. మాల్స్ సహా ఎత్తైన ప్రదేశాల్లో అగ్ని ప్రమాదాల నివారణకు అధునాతన వాహనాలు కొనుగోలు చేశామన్నారు.. జపాన్ నుంచి 3 వాహనాలు కొనుగోలు చేశామన్నారు. అందులో విజయవాడలో రూ. 10 కోట్ల తో అధునాతన టర్న్ టేబుల్ వ్యాన్, వైజాగ్ లో రూ. 20 కోట్లతో ఒక వాహనం, అదేవిధంగా తిరుపతిలో ఒక వాహనం కొనుగోలు చేశామన్నారు. ఈ వాహనాలు 55 మీటర్ల ఎత్తు వరకు తమ సేవలను అందించనున్నాయన్నారు. ఫైర్ విభాగంలో అవసరమైన 190 కొత్త వాహనాలు కొనుగోలు చేశామన్నారు. టెక్నాలజీ వినియోగించి ఫైర్ ప్రమాదాలు నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫైర్ విభాగంలో సిబ్బంది కొరత ను అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫైర్ స్టేషన్స్ లేని చోట కొత్త వాటిని ఏర్పాటు చేస్తామన్నారు. మాక్ డ్రిల్ లో భాగంగా ప్రదర్శించిన సిలిండర్ ఫైర్ డెమో బాగా చూపించారన్నారు. ఇటీవల అనకాపల్లి జిల్లాలో జరిగిన బాణా సంచా పేలుడులో ఫైర్ సిబ్బంది సేవలు అనిర్వచనీయమన్నారు. రాష్ట్రంలో పెద్ద నగరాల్లో అగ్ని ప్రమాదాలపై సేఫ్టీ ప్రికాషనరీపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు మాట్లాడుతూ అగ్ని ప్రమాదం జరిగితే ప్రతి ఒక్కరూ పానిక్ అవుతారన్నారు. అలా పానిక్ కాకుండా గ్యాస్ ప్రమాదం జరిగితే ఎలా నియంత్రించాలో చాలా బాగా డెమో చేసి ఫైర్ సిబ్బంది చూపించారన్నారు. విజయవాడ వరద ప్రమాద ప్రాంతాల్లో అగ్ని మాపక సిబ్బంది బాగా చేవలు అందించారన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ సంచాలకులు మురళీ మోహన్, అడిషనల్ డైరెక్టర్లు జి. శ్రీనివాసులు, టి. ఉదయ్ కుమార్, రీజనల్ ఫైర్ ఆఫీసర్ ఈ. స్వామి తదితరలు పాల్గొన్నారు. మాక్ డ్రిల్: ట్రెండ్ సెట్ మాల్ లో నిర్వహించిన మాక్ డ్రిల్ లో స్థానిక సిబ్బందితోపాటు చాలామంది ప్రజల్లో అవగాహన కల్పించింది. ముఖ్యంగా వారు ప్రదర్శించిన గ్యాస్ ఫైర్ పై ముఖ్యంగా మహిళలు పానిక్ కాకుండా తడిబట్టను గ్యాస్ బండపై వేసి ఫైర్ ను ఆపడం స్థానిక సిబ్బందితో చేయించారు. ఇది పలువుర్ని ఆకట్టుకుంది. మాల్స్ లో ఫైర్ జరిగినప్పుడు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు బాగా ప్రదర్శించారు. జపాన్ నుంచి కొనుగోలు చేసిన అధునాతన టర్న్ టేబుల్ వాహనం 55 మీటర్ల ఎత్తైన మాల్స్ లో అందించే సేవలు ప్రదర్శించారు. ఇంకా పలు ఫైర్ సేఫ్టీ విధానాలను ప్రదర్శించి ఫైర్ ను కంట్రోల్ చేసే విధానాలు ఫైర్ సిబ్బంది ప్రదర్శించారు.



## జబ్బులు మన ఆహ్వానం లేకుండా రావు

సరైన ఆహారాన్ని తినండి-సరిగా జీవించండి

కాలేయ వ్యాధుల్ని అరికట్టండిః మంత్రి సత్యకుమార్ యాదవ్

విజయవాడ ఏప్రిల్ 18 మనం బ్యూరో సాధారణంగా వ్యాధులు మన ఆహ్వానం లేకుండా రావని, సరైన జీవన విధానాన్ని అనుసరించడం ద్వారా జబ్బుల్ని అరికట్టవచ్చని వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఏప్రిల్ 19 ని “ప్రపంచ కాలేయ దినం” (%ఔశీతీశ్రీం ాఅజవతీ ఋఎ%) జరుపుకుంటున్న సందర్భంగా ‘%శ% ‘ వేదికగా తన అభిప్రాయాన్ని వెల్లడిస్తూ సరైన జీవన విధానంలో కాలేయ వ్యాధుల్ని అరికట్టడానికి సరైన ఆహారం, జీవన అలవాట్లను అనుసరించాలని పిలుపునిచ్చారు.‘ఆహారమే మందు’ అనే ఇతివృత్తంతో...ప్రజల్లో సరైన పోషకాలతో కూడిన ఆహారం ద్వారా కాలేయ వ్యాధుల్ని అరికట్టే దిశగా ప్రజల్లో చైతన్యాన్ని కలిగించడానికి ఈ ప్రపంచ కాలేయ దినాన్ని జరపటానికి ప్రపంచ వ్యాప్తంగా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారుఅనారోగ్యకర ఆహారం, ఊబకాయం, మద్యపానం, మధుమేహం, అపరిశుభ్రత, అనియంత్రిత సెక్స్, శరీరంపై టాటూలు వేయించుకోవడం, వాడిన సిరంజీలను తిరిగి వాడడం, హెపటైటిస్ నిరోధక టీకాలు వేయించుకోకపోవడం వల్ల కాలేయ వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారుజీర్ణ ప్రక్రియ, శరీరంలోని వ్యర్థ పదార్థాల్ని తొలగించడం, రక్త ప్రసరణ సవ్యంగా జరగడంలో కాలేయం ప్రముఖ పాత్ర వహిస్తుందని, కనుక ప్రజలు ఆహార, జీవన అలవాట్లపై తగు శ్రద్ధ వహించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. జీవన ప్రక్రియకు అవసరమైన వందలాది రసాయనాల్ని తయారు చేసే కాలేయం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు38 శాతం ప్రజల్లో ఫ్యాటీ లివర్ ( కాలేయంపై కొవ్వు పేరుకుపోవడం) పై మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కాలేయం ప్రాధాన్యత దృష్ట్యా సరైన “ఆహారం-సరైన జీవన శైలి” అవలంబించడానికి ప్రపంచ కాలేయ దినం సందర్భంగా ప్రజలు దీక్షబూని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు

# 16 వ ఆర్థిక సంఘం నిధుల ఏర్పాటు సదస్సులో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ శ్రీరంగాపురం రాఘవేంద్ర

**16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియా కు సూచనలతో కూడిన వినతి పత్రం అందించిన చైర్మన్ రాఘవేంద్ర**



జగ్గయ్యపేట ఏప్రిల్ 18 మనం న్యూస్16వ ఆర్థిక సంఘం సమావేశంలో జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొని పలు సూచనలు సలహాలతో కూడిన వినతి పత్రాన్ని 16 వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ ప నగారియాకు సమర్పించారు.16వ ఆర్థిక సంఘంరాష్ట్ర పర్యటనలో భాగంగా తిరుపతిలో ఏర్పాటుచేసిన సదస్సులో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొన్నారు.రానున్న 16వ ఆర్థిక సంఘం ఏర్పాటు,దానిలో కేటాయించాల్సిన పలు అంశాలపై సలహాలు, సూచనలు మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నలుగురు మేయర్లు, 11 మంది మున్సిపల్ చైర్మన్ లను ప్రత్యేకంగా ఎంపిక చేసిన ఈ సమావేశంలో జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ శ్రీ రంగాపురం రాఘవేంద్ర తిరుపతి లో పాల్గొన్నారు.జగయ్యపేట మున్సిపాలిటీ చైర్మన్ రాఘవేంద్ర రంగాపురం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేక రాష్ట్రంగా పరిగణించి, విభజన అనంతరం అభివృద్ధిలో వెనుకబడిన ప్రాంతంగా భావిస్తూ, రాష్ట్రం మరియు మున్సిపాలిటీలకు 16వ ఆర్థిక సంఘం నిధుల కేటాయింపులో అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధునిక ఆలోచనలతో అభివృద్ధిని ముందుండి నడిపించే దూరదృష్టి కలిగిన నాయకుడిగా రాష్ట్రాన్ని కొత్త దిశలో తీసుకెళ్తున్నారని ప్రశంసించారు. అలాగే జగయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) తాగునీటి సరఫరా, రహదారులు, డ్రైనేజ్ వ్యవస్థ అభివృద్ధి, సౌర విద్యుత్ లాంటి అంశాలపై తీవ్రంగా కృషి చేస్తున్నారని తెలిపారు.అలాగే, ఆర్థిక సంఘం నిధుల కేటాయింపులో 'అవసరాధారిత నిధుల కేటాయింపు విధానాన్ని' అనుసరించాలని సూచించారు. ఈ సందర్భంగా, 15వ ఆర్థిక సంఘం కింద జగయ్యపేట మున్సిపాలిటీకి టి ఐ డి ఈ గ్రాంటు ద్వారా రూ.75 లక్షలు జి టి ఎస్ నిర్మాణం కోసం మంజూరైంది. కానీ మున్సిపాలిటీ విస్తీర్ణం 4 కిలోమీటర్ల కన్నా ఎక్కువ కాకపోవడం వల్ల ఆ నిధులు ఉపయోగపడలేదని చెప్పారు. అలాగే స్వచ్ఛత మరియు మురుగు జల శుద్ధి కోసం నిధులు కేటాయించబడ్డాయి, కానీ ప్రస్తుతం జగయ్యపేటలో పూర్తి స్థాయి డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడంతో ఆ నిధులుఉపయోగపడలేదని వివరించారు.ఈ పరిస్థితుల నేపథ్యంలో, ప్రతి మున్సిపాలిటీకి వాటి ప్రత్యేక అవసరాల ఆధారంగా (వినియోగానికి స్వేచ్ఛ కలిగిన నిధులు) మంజూరు చేయాలని కోరారు, తద్వారా ప్రజలకు అవసరమైన ప్రాజెక్టులను స్థానికంగా అమలు చేయవచ్చని తెలిపారు.నిధుల ప్రవాహం మరియు అమలు విషయంలో, ఆర్థిక సంఘం మంజూరు చేసే నిధులను నేరుగా మున్సిపాలిటీలకు ౨ ఉదాహరణకు జగయ్యపేట మున్సిపాలిటీకి ౨ నిర్ణీత కాలపరిమితి, స్థానిక ప్రాధాన్యతలకు అనుగుణంగా వినియోగించేందుకు అనుమతించాలి. ఈ విధానం వల్ల వేగవంతమైన అమలు, పరిపాలనా జాప్యాలు తగ్గించడం, సరైన సమయంలో నిధుల వినియోగంపై బాధ్యత కలుగుతుందని వివరించారు.అలాగే, ప్రభుత్వ శాఖలలో సోలార్ ఎనర్జీ ఉత్పత్తికి సబ్సిడీలు కల్పించే అవకాశాన్ని పరిగణలోకి తీసుకోవాలని 16వ ఆర్థిక సంఘాన్ని ఆయన కోరారు. దీని ద్వారా విద్యుత్ ఖర్చులు తగ్గిపోతాయి మరియు ఆ మిగిలిన నిధులను ప్రజా అవసరాల కోసం వినియోగించవచ్చని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణపై ఆయన ప్రత్యేకంగా దృష్టిసారిస్తూ, నీటి వనరులు, ఆకుపచ్చ ప్రాంతాలు మరియు పరిశుభ్రమైన వాయువును కాపాడేందుకు అవసరమైన ఆర్థిక పరికరాలను మున్సిపాలిటీలకు అందించాలంటూ 16వ ఆర్థిక సంఘాన్ని అభ్యర్థించారు. అభివృద్ధి పక్కన భద్రత కూడా ఉండాలంటే, దీర్ఘకాలిక ప్రణాళికలు అవసరమని అన్నారు.ఈ సమావేశాన్ని అన్ని మున్సిపాలిటీ చైర్మన్లతో నిర్వహిస్తున్న 16వ ఆర్థిక సంఘాన్ని ప్రశంసిస్తూ, "స్థానిక సంస్థల శక్తిని గ్రౌండ్ లెవెల్‌లో అర్థం చేసుకోవడానికి మీరు తీసుకున్న ముందడుగు చాలా అభినందనీయం ప్రశంసించారు. ఈ సమావేశంలో పాల్గొనడం తాను గౌరవంగా భావిస్తున్నానని." ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో 16 వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియా పాల్గొన్నారు.వారికి చైర్మన్ రాఘవేంద్ర పై సూచనలతో కూడిన వినతి పత్రం అందజేశారు.

# హాయిగా నిదురించేందుకు నవతరం పరుపులు ఆవిష్కరణ

- **పెప్స్ బ్రాండ్ నుండి సౌకర్యవంతమైన, మన్నికైన మరియు మంచి మద్దతుకలిగిన నాలుగు నూతన ఉత్పత్తులు**







విజయవాడ, ఏప్రిల్ 18 మనం న్యూస్: అలసిన శరీరాలు హాయిగా నిదురించుటకు చక్కని పరిష్కారలు అందించే ప్రముఖ పెప్స్ ఇండస్ట్రీస్ వారు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా ప్రాంత వినియోగదారులు కోసం అత్యాధునిక శ్రేణి విలాసవంతమైన నాలుగు రకాల పరుపులను నేడు ఆవిష్కరించారు. ప్రపంచ శ్రేణి నిదుర అనుభూతులను కలిగించే విధంగా ప్రత్యేక డిజైన్ లతో పరుపులను రూపొందించారు. నవ్యత మరియు నాణ్యత సమ్మిళితమైన నాలుగు కొత్త రకాల పరుపుల శ్రేణిని పెప్స్ ఆవిష్కరించినది. పెప్స్ కంఫర్ట్, పెప్స్ సుప్రీం మరియు పెప్స్ రెస్టోనిక్ మెమరీ ఫోమ్ అనే ఉత్పత్తులు ఎంతో సౌకర్యవంతమైనవి మరియు మన్నిక కలిగినవి. మనిషి ఆరోగ్యానికి మంచి నిద్ర చాల అవసరం అందుకోసమే పెప్స్ వినియోగదారుల ఆరోగ్యం శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని వారికి అనుకూలమైన పరుపులను వారు ప్రశాంతంగా నిదురించుటకు ప్రవేశపెట్టినది.నూతన ఆవిష్కరణలు సందర్భంగా శ్రీ జి.శంకర్ రామ్, పెప్స్ ఇండస్ట్రీస్ సహా-వ్యవస్థాపకులు మరియు మేనేజింగ్ డైరక్టర్ మాట్లాడుతూ, మా కొత్త పరుపులు పెప్స్ సంస్థ నాణ్యత మరియు సరసమైన ధరలకు కట్టుబడి ప్రవేశపెట్టాము అన్నారు. వినియోగదారులు ప్రశాంతంగా నిదురించుటకు మేము తాజాగా ప్రవేశపెట్టున పెప్స్ కంఫర్ట్ , పెప్స్ సుప్రీమ్, మరియు పెప్స్ రెస్టో నిక్ మెమొరీ ఫోమ్ పరుపులు పర్యావరణ అనుకూలత కలిగి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారుచేశామని చెప్పారు. మంచి నిదుర ఆరోగ్యానికి మంచిది అనే అవగాహన పెరుగుతున్నాది. భారతీయ వినియోగదారుల కోసం ప్రత్యేకంగా పెప్స్ ప్రపంచ స్థాయి ఉత్పత్తులను అందించటం తమకు గర్వంగా ఉంది అన్నారు.పెప్స్ కంఫర్ట్ చక్కని మన్నిక మరియు కుంగిపోకుండా ఉండేందుకు అత్యుత్తమ స్టీల్ హై కార్బన్, ఆయిల్ రహిత వైర్లుతో యురోపియన్ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించబడినవి.ఐరన్-రెసిస్టెంట్ ఫ్లాట్-అల్లిక పాలియస్టర్ ఫ్రాబిక్ మరియు 93% బయోడిగ్రేడబుల్ సామగ్రితో పర్యావరణ అనుకూలమైన నిద్ర పరిష్కారాన్ని అందిస్తుంది.పెప్స్ సుప్రీమ్ ఎలాటి నిద్రా భంగం కలగకుండా ప్యాకెట్ స్ప్రింగులు కలిగి హాయిగా నిదురించుటకు వీలుగా రూపొందించారు.ప్రపంచంలోని అత్యంత అధునాతన పాకెట్డ్ స్ప్రింగ్ టెక్నాలజీతో తయ్యారైన ఈ పరుపులు మన్నిక మరియు సౌకర్యం కలిగి ఉంటాయి. పెప్స్ రెస్టోనిక్ మెమరీ ఫోమ్ తోపాటు పెప్స్ సానిబెల్ బోన్నెల్ ప్లష్ మెమరీ ఫోమ్ మరియు పెప్స్ ఆర్డెన్ పాకెట్డ్ ప్లష్ మెమరీ ఫోమ్ వంటి రెండు రకాలు ఉన్నాయి. అమెరికన్ రెస్టోనిక్ గ్రేట్ స్లీప్ లో భాగంగా, పెప్స్ సానిబెల్ బోన్నెల్ ప్లష్ మెమరీ ఫోమ్ అనేది హైబ్రిడ్ పరుపు, ఇది ఉష్ణోగ్రత మరియు పీడన శక్తిని నియంత్రిస్తుంది., అధిక-కార్బన్ టాటా స్టీల్ బోనెల్ స్ప్రింగ్స్ తోటి సుఖవంతంగా ఉంటుంది. పెప్స్ ఆర్డెన్ పాకెట్డ్ ప్లష్ మెమరీ ఫోమ్ జీరో మోషన్ కల విలాసవంతమైన పరుపు. అధునాతన పాకెట్డ్ స్ప్రింగ్ టెక్నాలజీ మరియు మెమరీ ఫో మ్ కలిసి రూపొందిన సౌకర్యవంతమైన పరుపు. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రెండు రాష్ట్రాలలోను పెప్స్ 5 ప్రత్యేకమైన స్టోర్లు మరియు 600 మల్టీ-బ్రాండ్ స్టోర్లను కలిగి తన స్థానాన్ని పటిష్టం చేసుకున్నాది.ఈరోజు నూతనంగా ఆవిష్కరించిన ఉత్పత్తులు అన్ని స్టోర్లలో లభిస్తాయి. పెప్స్ ప్రత్యేక వెబ్ సైట్ : లో కూడ లభిస్తాయి.

# ప్రజాసేవలో మరో ముందడుగు పల్లెనిద్ర

**జిల్లా ఎస్పి గంగాధర్**





హనుమాన్ జంక్షన్ : ఏప్రిల్ 18. మనం న్యూస్ ప్రజలు శాంతియుత జీవనం లో కొనసాగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేందుకు గ్రామీణ ప్రాంతాలలో పల్లెనిద్ర చేపట్టినట్లు జిల్లా ఎస్పీ రెడ్డి గంగాధర్ ఐపిఎస్ అన్నారు.హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కానుమోలు పంచాయతీ కార్యాలయం ఎస్పీ పోలీసు అధికారులతో కలిసి పల్లెనిద్ర చేశారు. జిల్లా ఎస్పీ స్వయంగా గ్రామాల్లో రాత్రి బస చేసి, స్థానిక ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వింటూవారితో పోలీస్ శాఖ యొక్క కార్యచరణలు, సమస్య వస్తే ఏ విధంగా సహాయం పొందాలి అనేది విపులంగా వివరించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూప్రజలు గొడవలకు, ఘర్షణకు పాల్పడకుండా ప్రశాంత వాతావరణంలో జీవనం సాగించాలని, గ్రామస్తులంతా ఐక్యంగా ఉంటూ రాజకీయాలకు అతీతంగా ఉండి గ్రామాల అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. పల్లెనిద్ర ద్వారా ప్రజలకు పోలీసుల సేవలు మరింత దగ్గరయ్యేలా చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతలను మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించామన్నారు. పోలీసుల సేవలను అందుబాటులో ఉంచుతూ, గ్రామ స్థాయిలో నేరాలు, సమస్యాత్మక పరిస్థితులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్చలు నిర్వహించారు. పల్లె నిద్ర కార్యక్రమం ద్వారా సమస్యాత్మక గ్రామాల్లో నిఘాను మరింత పటిష్టం చేసి శాంతి భద్రతల పరిరక్షణకు ముందస్తు చర్యలు చేపట్టేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. పోలీసులు ప్రజలకు రక్షణ కల్పించేందుకు ఉన్నారని, వారి సేవలను నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు.జిల్లావ్యాప్తంగా నేర నివారణలో ప్రజలను భాగస్వాములుగా మార్చేందుకు "పల్లె నిద్ర" ఒక గొప్ప వేదికగా మారుతోందని ఎస్పి గంగాధర్ ఐ పి ఎస్ అన్నారు. ముందుగా గ్రామ తెలుగుదేశం నాయకులు , మాజీ సర్పంచ్ చింతల వెంకట శివ అప్పారావు ఎస్పి కి స్వాగతం పలికి పుష్పగుచ్చం అందించారు, అనంతరం జరిగిన పల్లెనిద్ర సభకు అధ్యక్షత వహించారు,ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎనికెపల్లి సీతమ్మ, హనుమాన్ జంక్షన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె వి వి ఎన్, సత్యన్నారాయణ, సబ్ ఇన్స్పెక్టర్లు వెలుగుల సురేష్, నీలపాల లక్ష్మీ నరసింహామూర్తి, గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, చిన్నాల గణేష్ బాబు, వేగిరెడ్డి పాపారావు, ఎనికెపల్లి శ్రీనివాసరావు,పంచాయతీ సెక్రటరీ బొమ్మసాని సుభాష్ కుమార్,గరికిపాటి ఉమా,చింతా శ్రీనివాసరావు, చింతా కృష్ణ, చెడుగొండి శివశంకర్, మద్రాపు కిరణ్, వేగిరెడ్డి బాలాజీ, నాని, దన్నే గాంధీ, పొన్నంపల్లి మాణిక్యాలరావు , రెడ్డి పాండురంగారావు, కాటుమాల పృధ్వి, ద%శీ%టగుంట్ల సర్పంచ్ యజ్జవరపు వెంకట రంగారావు, యజ్జవరపు గణపతి తదితరులు పాల్గొన్నారు.అనంతరం చింతల వెంకటశివ అప్పారావు ఇంటిలో విందుభోజనం స్వీకరించారు. కుటుంబ సభ్యులతో కలసి ముచ్చటించారు. అనంతరం డిజిపి ఆదేశాలమేరకు నాకాబంది కార్యక్రమంలో భాగంగా పెరికీడులో పెద్దఎత్తున వాహనాల తనిఖీ నిర్వహించారు,

# ఏపీ మల్లవరంలో ధాన్యం రాశులను పరిశీలిస్తున్న పిఠాపురంఇంచార్జిమర్రెడ్డి.





గొల్లప్రోలు ఏప్రిల్ 18 మనం న్యూస్. మనం జాతీయ తెలుగు దినపత్రిక కథనాలతో పిఠాపురం శాసనసభ్యులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావుతో ప్రభుత్వ యంత్రాంగం గొల్లప్రోలు మండలం ఏపీ మల్లవరం రైతులు ఆరబోసిన ధాన్యపుకల్లాలను శుక్రవారం పరిశీలించారు అనంతరం ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు రైతు సమస్యలను అడిగి తెలుసుకున్నారు దీనిపై పలువురు రైతులు దళారులు రైస్ మిల్లర్స్ రైతుల కష్టాన్ని అడ్డగోలుగా దోచుకుంటున్నారని ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాస్ వద్ద రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మరి రెడ్డి శ్రీనివాసరావు ఇలా మాట్లాడారు రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు సరైన మద్దతు ధరకు అమ్ముకోవాలని రైతులకు సూచించారు రైతులను నష్టపరిచే విధంగారైస్ మిల్లర్స్ వ్యాపారులు పాలు పడితే ప్రభుత్వం చర్యలు తప్పవని హెచ్చరించారు నాలుగు నెలలు శ్రమించి పండించిన దాల్వా ధాన్యం మద్దతు ధరకు కొనుగోలు జరగాలని కూటమి ప్రభుత్వం మద్దతు ధరకు ఆఖరి ధాన్యం గింజ వరకు కొనుగోలు జరుగుతుందని రైతులకు భరోసా కల్పించారు దీనిలో భాగంగా రైతులను నష్టపరిచే సంస్థలపై అధికారులు దృష్టినిలపాలని యంత్రాంగా న్ని పిఠాపురం జనసేన పార్టీ ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సీనియర్ జనసేన పార్టీ నాయకులు బిల్లా శివ శంకర్ చెలిపోయిన సతీషు బస్సా చిట్టిబాబు మామిడాల సూరిబాబు ఓరిగంటి పెద్దకాపు స్థానిక రైతులు పలువురు జన సైనికులు అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు..,,

## గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని సిలువ యాత్రలో సిలువ మోసినఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



జగ్గయ్యపేట ఏప్రిల్ 18 మనం న్యూస్జీసస్ చేసిన మహా త్యాగానికి ప్రతిక గుడ్ ఫ్రైడే అనిఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా పట్టణంలోని ఆర్ సి ఎం చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు.ప్రపంచానికి శాంతి సందేశాన్నిస్తూ జీసస్ మహా త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే అని,ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ టతాతయ్యఉ అన్నారు.శుక్రవారం నాడు గుడ్ ఫ్రైడే సందర్భంగా జగ్గయ్యపేట పురవీధులలో క్రైస్తవ సోదరులతో కలసిసిలువను భుజాన ఎత్తుకొని సిలువ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై జి రాజు, పెద్ద సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## దీవెస్ లేబోరేటరి వారి ఉద్యోగ నియామకాలకు విశేష స్పందన..



జగ్గయ్యపేట ఏప్రిల్ 18 మనం న్యూస్ జగ్గయ్యపేట జే ఆర్ సి -విశ్వ భారతి డిగ్రీ కళాశాలలో శుక్రవారం దివిస్ లేబరేటరీ వారి ఉద్యోగ నియామకాల కోసం ఇంటర్వ్యూల కు విశేష స్పందన లభించింది. ఇంటర్వ్యూల కోసం జగ్గయ్యపేట, నందిగామ పరిసర ప్రాంతాలలోని బీఎస్సీకెమిస్ట్రీ చదివిన సుమారు 60 మంది నిరుద్యోగ యువతీ,యువకులు హాజరైనారు.. దీవ్స్ లేబరేటరీస్ హెచ్ఆర్ మేనేజర్ హరికృష్ణ హాజరైన అభ్యర్థులకు నైపుణ్యాలను పరిశీలించి ఎంపిక చేయటం జరిగింది.. ఎంపిక అయిన వారి జాబితా ని త్వరలో కంపెనీ ద్వారా కళాశాలకు పంపడం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువతీ,యువకులకు ముందుగా ఎంపిక-పరీక్ష విధానం, ఇంటర్వ్యూ మెళుకువులను దివిస్ లేబరేటరీ హెచ్.ఆర్.మేనేజర్ అభ్యర్థులకు సూచించారు.. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య సభ్యులు .రంగాపురం నరసింహారావు , ఈశ్వరయ్య శెట్టి ,ఉదయభాస్కర్ కళాశాల ప్రిన్సిపల్ కె ఎస్.రమేష్, వైస్- ప్రిన్సిపల్ జల్లా తిరుపతిరావు,డైరెక్టర్లు వెంకటేశ్వరరాజు,వి.వి.ఎల్. నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## 4వ ఎంపైర్ సీజన్ 2ని ప్రారంభించిన బ్రిటానియా 50-50




గాంధీనగర్ ఏప్రిల్ 18 మనం న్యూస్ - అభిమానుల అభిరుచిల ఆధారంగా, బ్రిటానియా 50-50 దాని అత్యంత ప్రియమైన 4వ అంపైర్ ప్రచారం యొక్క సీజన్ 2తో తిరిగి వచ్చిందని బ్రిటానియా మార్కెటింగ్ జనరల్ మేనేజర్ సిద్ధార్థ గుప్తాతెలిపారు. అయితే ఈసారి ఈ సీజన్ 2 బ్రాండ్ న్యూ డిజిటల్ హెూమ్ 5050 క్రికెట్ డాట్ ఇన్ కు మారుతుందన్నారు. ఇది అభిమానులు క్రికెట్ వినోదాన్ని ఆస్వాదించగల మరియు వారి అంతర్ దృష్టిని పరీక్షించగల ఉత్తేజకరమైన వేదిక అని చెప్పారు.ష్బాంగ్ రూపొందించిన బ్రిటానియా 50-50 4వ అంపైర్ సీజన్ 2 అభిమానులు ప్రత్యేకమైన మ్యాచ్ పరిస్థితులను చూసి, తరువాత ఏమి జరుగుతుందో అంచనా వేసేటప్పుడు అంపైర్ స్థానంలోకి అడుగు పెట్టడానికి వీలు కల్పిస్తుందన్నారు. సరైన అంచనాలు మ్యాచ్ టిక్కెట్లు, క్యాష్‌బ్యాక్ మరిన్ని వంటి ఉత్తేజకరమైన బహుమతులను అన్‌లాక్ చేస్తాయన్నారు. ఈ క్యాంపెయిన్ యొక్క కొత్త టీవీసీలు ఒక ఆహ్లాదకరమైన మలుపునకు జీవం పోశాయన్నారు. భారతదేశంలో క్రికెట్ ఎల్లప్పుడూ ఒక భావోద్వేగం అని, బ్రిటానియా 50-50 4వ అంపైర్‌తో, మేము అభిమానులకు అంపైర్‌గా ఉండే అవకాశాన్ని ఇస్తున్నామని, ప్రత్యేకమైన మ్యాచ్ పరిస్థితుల ఫలితాన్ని అంచనా వేయమని వారిని అడుగుతున్నామని తెలిపారు.

## 20న జీ తెలుగులో కామెడీ ఎంటర్ టైనర్ మజాకా




అమరావతి ఏప్రిల్ 18 మనం న్యూస్ : తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించడంలో ఎప్పుడూ ముందుండే జీ తెలుగు ఈ వారం మరో సూపర్ హిట్ సినిమాతో వచ్చేస్తోందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. సందీప్ కిషన్, రీతూ వర్మ, రావు రమేష్, అన్షు సాగర్ ప్రధాన పాత్రల్లో నటించిన 'మజాకా' సినిమాని వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందిస్తోందన్నారు. ఈ సినిమా కథ విశాఖపట్నంలో సాధారణ జీవితాన్ని గడిపే కృష్ణ (సందీప్ కిషన్), అతని తండ్రి వెంకట రమణ (రావు రమేష్) చుట్టూ తిరుగుతుందన్నారు. కృష్ణకు పెళ్లి సంబంధాలు కుదరకపోవడంతో వెంకట రమణ మొదట తాను వివాహం చేసుకుని తర్వాత కృష్ణకు వధువును చూడాలనుకుంటాడు. కృష్ణకు మీరా (రీతూ వర్మ) పరిచయమవుతుంది, అదే సమయంలో వెంకట రమణకు యశోద (అన్షు సాగర్) కలుస్తుంది. వారి జీవితాలు ఎలా మారతాయి, మీరా మరియు యశోద ఎందుకు కలవాల్సి వస్తుంది, వారి వివాహాలు ఎలా జరుగుతాయనే విషయాలు తెలియాలంటే జీ తెలుగులో ప్రసారమయ్యే మజాకా సినిమా తప్పకుండా చూడాల్సిందే! అన్నారు. మజాకా కామెడీ ఎంటర్‌టైనర్గా థియేటర్లలో ప్రేక్షకులను మెప్పించింది. ఈ సినిమాలోని హృదయాలను హత్తుకునే సన్నివేశాలు, భావోద్వేగాలు ఆకట్టుకుంటాయి. సందీప్ కిషన్, రీతూ వర్మ, రావు రమేష్, అన్షు సాగర్ ప్రధాన పాత్రలు పోషించగా మురళీ శర్మ, హైపర్ ఆది, శ్రీనివాస్ రెడ్డి ఇతర ముఖ్యపాత్రల్లో నటించారు. కడుపుబ్బా నవ్వించే మజాకా సినిమాని మీరూ మిస్ కాకుండా చూసేయండి!

## ఐ యాం విత్ వైయస్సార్ సిపి పోస్టర్ ఆవిష్కరణ




ఇబ్రహంపట్నం ఏప్రిల్ 18 మనం న్యూస్ ఐ యాం విత్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోస్టర్ ను ఉమ్మడి కృష్ణా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి రాంబాబుల కుమారుడు గరికపాటి యశ్వంత్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి జోగి రమేష్ చేతులు మీదుగా పలు విద్యార్థి సంఘాల సమక్షంలో ఆవిష్కరించారు. ఇబ్రహీంపట్నం ఫెర్రీ లో గల జోగి రమేష్ నివాసంలో గురువారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమానికి పలు విద్యార్థి సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ మేము కూడా వైయస్సార్ సిపి తో ఉన్నామంటూ తెలియజేసే కార్యక్రమమే ఐ యామ్ విత్ వైఎస్ఆర్సిపి కార్యక్రమం అని అన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గరికపాటి శ్రీదేవి మాట్లాడుతూ ప్రస్తుతం రోజురోజుకీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపి ప్రజల లో ఆదరణ పెరుగుతుందని, రానున్న రోజుల్లో వైయస్సార్ సిపి మరలా విజయకేతనం ఎగురవేయటం తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గరికపాటి రాంబాబు వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు, పలు విద్యార్థి సంఘాల నాయకులు, యశ్వంత్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## అమరావతి జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్ ను ప్రారంభించిన ఎంపీ కేశినేని చిన్ని

**జర్నలిస్ట్ లతో కోలాహలం గా ములపాడు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియం స్టేడియం**



ఇబ్రహంపట్నం ఏప్రిల్ 18 మనం న్యూస్ మూలపాడు లోని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో అమరావతి జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్ ను ఎంపీ కేసినేని చిన్ని ప్రారంభించారు. ప్రారంభించిన అనంతరం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ రాబోయే రోజుల్లో క్రీడా రాజధానిగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందబోతుందని అన్నారు. ప్రతిరోజు తీరిక సమయం లేకుండా సమాజం కోసం పనిచేసే జర్నలిస్టులు ఇలా మూడు రోజులపాటు క్రికెట్ ఆడటం ఎంతో సంతోషంగా ఉంధని అన్నారు. ఈ కార్యక్రమంలో శాప్ చైర్మన్ రవి నాయుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాట్రేనికోన మండలంలో భక్తి శ్రద్ధలతో సిలువ యాత్ర

-ఘనంగా గుడ్ ఫ్రైడే.



కాట్రేనికోన, ఏప్రిల్ 18 ( మనం న్యూస్ ) కాట్రేని కోన మండలంలో గుడ్ ఫ్రైడేను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా కాట్రేనికోన మండలంలోని అన్ని చర్చిలలో తెల్లవారుజాము నుండి క్రైస్తవులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. సన్నవిల్లీ నుండి లక్ష్మీవాడ మీదుగా కాట్రేనికోన సెంటర్ వరకు క్రైస్తవులు క్రీస్తు సిలువ యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సందేశకులు మాట్లాడుతూ సకల మానవాళి పాప పరిహారార్థమై యేసు క్రీస్తు సిలువ యాగం చేశారన్నారు. మానవులు ప్రతి ఒక్కరు శాంతి, సౌభ్రాతత్వంతో మెలగాలన్నారు. యేసు క్రీస్తు పలికిన ఏడు మాటలు జ్ఞాపకం చేసుకుంటూ ప్రతి క్రైస్తవుని ఇంట నిత్యం ఏసుక్రీస్తు ప్రార్ధనాతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపదేశులు, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుడిని పరామర్శించిన జనసేన నాయకులు



కాట్రేనికోన,ఏప్రియల్ 18: మనం న్యూస్ కాట్రేనికోన మండల ఓ పత్రికకు చెందిన విలేఖరి జగడం శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యానికి గురై కిమ్స్ ఆస్పత్రిలో వారం రోజులు చికిత్స పొంది ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు .పాత్రికేయుడు శ్రీనివాస్ ను మండల జనసేన పార్టీ నాయకులు శుక్రవారం పరామర్శించారు. ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు నూకల దుర్గ బాబు, జె ఎస్ పి మండల అధ్యక్షుడు మోకా బాల ప్రసాద్, బళ్ళ కుమార్, వీర మహిళ గిడ్డి రత్నశ్రీ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధం

జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గొల్లు కృష్ణ



హనుమాన్ జంక్షన్: ఏప్రిల్ 18 మనం వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని పలు పార్టీలు స్వచ్ఛంద సంస్థలు ముస్లిం సంఘాలు సుప్రీంకోర్టుని ఆశ్రయించగా న్యాయస్థానం కేంద్ర ప్రభుత్వాన్ని పలు అంశాలపై ప్రశ్నల పరంపర కొనసాగించి ఈ చట్టం ప్రస్తుతం నిలుపుదల చేస్తూ కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ సుప్రీంకోర్టును హామీ ఇవ్వడం రాజ్యాంగ విజయమని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లు కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు, కేవలం ఒక మతాన్ని టార్గెట్ చేస్తూ వారికి సంబంధించిన ఆస్తులపై ప్రభుత్వమే కన్నేసి చట్టాన్ని తనకు అనుకూలంగా తయారు చేసుకోవడం దారుణమన్నారు . ప్రతిపక్షాలు ఎంత ఆందోళన చేసినా పట్టించుకోకుండా మొండి వైఖరితో కేంద్ర ప్రభుత్వం కేవలం సంఖ్యా బలంగా ముందుకు వెళ్లడం శోచనీయమన్నారు. కోర్టు తీర్పు లౌకిక భారత దేశ పునాదులను పటిష్టపరిచిందని గొల్లు అన్నారు ఇప్పటికైనా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కళ్ళు తెరిచి అధికారాన్ని దేశంలోని పేదల కోసం నిరుద్యోగుల కోసం రైతుల కోసం కార్మికుల కోసం పనిచేయాలనుకున్నారు .రాష్ట్రంలోని తెలుగుదేశం జనసేన కూడా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వందిమాగతుల్లా తయారయ్యారన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ అధికారంలో వచ్చిన వెంటనే బిజెపి చేసిన రాజ్యాంగ వ్యతిరేక చట్టాలు నల్ల చట్టాలన్నిటిని రాహుల్ గాంధీ రద్దు చేస్తారన గొల్లు ఆశాబావం వ్యక్తం చేశారు.

# ఏపీ జూనియర్ వెటర్నరీ సహాయకుల సంఘం ఎన్నికల వాయిదా

ఎన్నికల అధికారి కె. జగదీశ్వరరావు

విజయవాడ ఏప్రిల్ 18 మనం ప్రతినిధి ఈనెల 20వ తేదీన లబ్బీపేట లోని వెటర్నరీ హౌమ్ లో నిర్వహించాల్సిన ఎపిఎల్ఎస్ఎ, ఎపిజెఓయస్ఎ, ఏపీవిఓఎస్ఎ ఎన్నికలు తాత్కాలికంగా వాయిదా పడినట్లు ఎన్నికల అధికారి కె. జగదీశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఓటరు జాబితా యొక్క ధ్రువీకరణ ప్రతులు, మినిట్స్ పుస్తకం, ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఇతర పత్రాలను సంఘ నిర్వాహకులు నిర్ణీత వ్యవధిలో ఎన్నికల సంఘానికి సమర్పించనందున ఎన్నికలు వాయిదా వేయడానికి కారణమన్నారు. సంఘ నిర్వాహకులు ఎన్నికల సంఘం కోరిన పత్రాలను అందజేసిన తర్వాత కొత్త ఎన్నికల తేదీ ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఎన్నికల వాయిదా వేసిన అంశాన్ని సంఘం రాష్ట్ర నాయకులకు ఇప్పటికే తెలియజేశామని వివరించారు. ఎన్నికల అదికారుల గా నియమితులైన కె.జగదీశ్వరరావు ఎ. రంజిత్ కుమార్ నాయుడు డి.వేణుమాధవ్ లు సంయుక్తం గా ఎన్నికల వాయిదా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు ఓటు హక్కు ఉన్న సభ్యులు ఈ విషయాన్ని గమనించాలని జగదీశ్వర రావు ప్రకటనలో తెలిపారు.

# ట్రాన్స్ జెండర్ల హక్కులు మరియు సమస్యల" పై న్యాయ విజ్ఞాన సదస్సు






రాజమండ్రి ఏప్రిల్ 18 మనం బ్యూరో తూర్పు గోదావరి పెర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ ఏ. గాయత్రి దేవి , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి ఎన్. శ్రీ లక్ష్మి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంధు "ట్రాన్స్ జెండర్ల హక్కులు మరియు సమస్యల" గురించి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో డీ ఎల్ ఎస్ ఎ కార్యదర్శి ఎన్. శ్రీలక్ష్మి మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్లకు భారత రాజ్యాంగం ద్వారా మరియు గౌరవ సుప్రీం కోర్టు వారి ఆదేశాల ద్వారా వారికి అందించబడిన హక్కుల గురించి వివరించారు. వారి పట్ల ఎవ్వరూ వివక్ష చూపరాదన్నారు. స్త్రీ పురుషులకు సమంగా వారికి అన్ని హక్కులు ఉన్నాయని తెలిపారు. వారి హక్కులను వినియోగించుకుని అభివృద్ధి సాధించాలన్నారు. వారి స్వయం ఉపాధి కోసం అందుబాటులో ఉన్న సబ్సిడీల గురించి వివరించారు. ఈ విషయంలో వారికి ఎలాంటి సహకారం కావాలన్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎప్పుడూ వారికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం సెంట్రల్ జోన్ డి.ఎస్.పి కె. రమేష్ బాబు , రాజమహేంద్రవరం అసిస్టెంట్ సివిల్ సప్లయ్ ఆఫీసర్, డిప్యూటీ డీ.యెం.హెచ్.వో ,వెల్ఫేర్ ఒఫ్ ట్రాన్స్ జెండర్ల అధికార్లు, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ అధికార్లు, మెప్మా అధికార్లు, లీగల్ అయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సభ్యులు, సాతి ఆర్గనైజేషన్ సభ్యులు, మరియు పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రార్ధన కార్యక్రమంలో పాల్గొన్న చిర్ల జగ్గిరెడ్డి





రావులపాలెం ఏప్రిల్ 18 మనం న్యూస్ ఈ పవిత్ర గుడ్ ఫ్రైడే రోజున అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి రావులపాలెం బేతెస్థా ప్రార్ధన మందిరంలోని కార్యక్రమంలో పాల్గొన్నారు . అనంతరం ఆయన మాట్లాడుతూ యేసు క్రీస్తు చేసిన గొప్ప త్యాగాన్ని స్మరించుకున్నారు. త్యాగం, క్షమ, ప్రేమ అనే విలువలను మన జీవితం లో అమలుపరచుకుందాం ,

## సమాజ సేవలో కృషి చేస్తూ

ప్రతీ ఒక్కరికి శాంతి మరియు నమ్మకాన్ని పంచే మార్గంలో ముందుకు సాగుదాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కర్రి నాగిరెడ్డి కర్రి గోవింద కృష్ణారెడ్డి గారు, సత్తిరెడ్డి , రామారెడ్డి , కొవ్వూరి సుధాకర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# మత్స్యకార భరోసా లబ్ధిదారుల గుర్తింపు సర్వే

- బోటు యజమానులకు పండుగ




కాట్రేనికోన ఏప్రిల్ 18 మనం న్యూస్ మత్స్యకారులకు వేట నిషేద కాలంలో అందించే మత్స్యకార భరోసా కోసం లబ్దిదారుల గుర్తింపు సర్వేను శుక్రవారం మండల వ్యాప్తంగా ఉన్న సముద్ర తీరప్రాంత మండలాల్లో మత్స్య శాఖ అద్వర్యంలో నిర్వహించారు. ప్రతి ఏటా మత్స్య సంపద వృద్ధి కోసం ఏప్రిల్ నెల 14 నుంచి జూన్ 15 వరకు సముద్రంలో వేట నిషేదాన్ని ప్రభుత్వం అమలు చేస్తుంది. ఆ కాలంలో మత్స్యకారులకు జీవన భృతి కింద మత్స్యకార భరోసా పథకంలో 21 నుంచి 60 ఏళ్ల లోపు మత్స్యకారులకు రూ.20 వేలు సాయంగా అందజేస్తుంది.దీనితో పాటు బోటు యజమానులకు డిజిల్ పై రూ.9 సబ్సిడీని కుడా అందిస్తుంది.దిన్ని ప్రతి ఏటా క్రమం తప్పకుండ అందించేందుకు ఏప్రిల్ నెలలో లబ్దిదారుల గుర్తింపు సర్వే నిర్వహిస్తున్నారు.దానిలో భాగంగా శుక్రవారం కాట్రేనికోన మండలం బలుసుతిప్ప, మగసాని తిప్ప, గొల్లగురువు, కొత్త పాలెం, మొల్లేటి మొగ, పొర, పల్లం, రాజా నగరం, నాగ పట్నం, గచ్చ కాయల పొర, చిర్రయాణం, కందికుప్ప గ్రామాలకు చెందిన వారికీ గుర్తింపు సర్వే నిర్వహించారు . మోటర్ బోటుపై యజమాని మరో ఐదుగురు వ్యక్తులు సహాయకులుగా(కళాసిలు) ఉంటారు. వారందరికి కుడా మత్స్యకార భరోసా సాయం అందుతుంది. సర్వేలో భాగంగా బోటు యజమాని,దానిపై పని చేస్తున్న ఐదుగురు సహాయకులను బోటుపై నిలబెట్టి ఫొటో తీసుకుని మత్స్య శాఖ అధికారులు వివరాలు నమోదు చేసుకుంటారు. దీన్ని ఆసరగా చేసుకున్న బోటు యజమానులు సహాయకుల పేర్లను తమకు నచ్చిన వారిని పెట్టుకుని ఫోటోలు దిగారు. దీనికి కోసం కొందరు బోటు యజమానులు ఒక్కొక్క సహాయుకుడి నుంచి రూ.6 వేలు వసూలు చేసారు.ఇంతకాలం తమ బోటుపై పని చేసిన వారిని కాకుండా దూర ప్రాంతాల్లో ఉంటున్న వారిని, అసలు వేటకు వెళ్ళని వారిని తీసుకు వచ్చి ఫోటోలు తియించడంతో ఇంత కాలం వారి వద్ద పని చేసిన సహాయకులు లబోదిబో మంటున్నారు. తమకు అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ విషయాన్ని గ్రామ పెద్దలకు మొరపెట్టుకున్నారు. ప్రతి ఏటా తామే ఆ బోట్లపై పని చేస్తున్నామని గతంలో పలు మార్లు మత్స్యకార భరోసా పొందామని లబ్దిదారులు చెబుతున్నారు. ఏటా సాయంగా అందుతున్న మొత్తంలో కొంత సొమ్మును బోటు యజమానులకు ఇస్తున్నామని అయినప్పటికీ ఈ ఏడాది తమపై బోటు యజమానులు కక్ష గట్టి తమకు భరోసా దక్కకుండా చేస్తున్నారని వాపోయారు. ఈ ఏడాది కుడా మత్స్యకార భరోసా పడిన తర్వాతా రూ.3వేలు చొప్పున బోటు యజమానులకు ఇచ్చేవిధంగా ఒప్పందం చేసుకున్నామని, దాన్ని ఉల్లంఘించి ఆ మొత్తాన్ని రూ.6 వేలకు పెంచి, భరోసాతో సంబంధం లేకుండా ముందుగా సొమ్ము ముట్ట జెప్పిన వారి పేర్లను సర్వేలో చేర్చారని ఆరోపించారు. దీనివల్ల బలుసుతిప్ప గ్రామంలో వేటపై ఆధారపడి జీవించే వారికీ తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. బలుసుతిప్పలో 469 మోటార్ బొట్లు ఉండగా దానిలో సగానికి పైగా బోట్లలో గ్రామంకు సంబంధం లేని వ్యక్తులేనన్నారు. సుమారు వెయ్యి మంది వరకు ఇతర ప్రాంతాల వారు వచ్చి ఫోటోలు దిగారని దాంతో తమకు సాయం అందకుండా పోతుందని మునుపటి లబ్దిదారులు గగ్గోలు పెడుతున్నారు. ప్రతి ఏడాది లానే ఈ ఏడాది కూడా బోటు పై పోటో దిగేందుకు వెళితే నీ పేరు తీసేసాం లేదని కాగితాలు సించి వేసరారని గత లబ్దిదారులు ఆవేదన చెందుతున్నారు. దీనిపై పూర్తీ స్థాయిలో విచారణ నిర్వహించి గత ఏడాది మత్స్యకార భరోసా అందించిన జాబితా ప్రకారం లబ్దిదారుల ఎంపిక చేయాలనీ బలుసుతిప్ప గ్రామస్తులు కోరుతున్నారు. వేట నిషేధ కాలంలో ప్రభుత్వం ద్వారా అందజేయు "వేట నిషేధ భృతి" నిమిత్తం కాట్రేనికోన మండలం లోని అన్ని తీర ప్రాంత గ్రామాలలో ఏనుమరేషన్ చేయడం జరిగింది. ప్రతి యాంత్రిక పడకు 06 మంది చొప్పున, సోనా బోట్ నకు -08 మంది చొప్పున లబ్ధిదారులను ఎన్యూమరేట్ చేయడం జరిగింది.ఆ విధంగా కాట్రేనికొన మండలం మొత్తం 834 బోట్లు మరియు మొత్తం 5006 కళాశీలు ఎన్యూమరేట్ చేయడం జరిగిందని మత్స్యశాఖ అభివృద్ధి అధికారి సిహెచ్ గోపాల కృష్ణ తెలిపారు వీరికి ప్రభుత్వం ద్వారా రూ.20,000 రూపాయలు "వేట నిషేధ భృతి" త్వరలోనే అందజేయడం జరుగుతుందని అయన తెలిపారు

# ప్రతి నెలా మూడోవ శనివారం స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం

- ఏప్రియల్ నెల "సస" లో ఈ వెస్ట్ వ్యర్థాలు సేకరణ కాన్సెప్ట్
- త్రీబుల్ ఆర్ భావన తో ఈ వెస్ట్ మేనేజ్మెంట్
- నిత్య కృత్యంలా కాకుండా ప్రత్యేక దృష్టి సారించాలి
- స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం ప్రతి ఒక్కరూ విజయ వంతం చేసే విధంగా భాగస్వామ్యం కావాలి
- పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వ్యర్థాల సేకరణకు ప్రత్యేక కియోస్కీ లు ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి



రాజమండ్రి ఏప్రిల్ 18 మనం ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెలా మూడోవ శనివారం "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం నిర్వహించుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియ చేశారు.స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణ ఆంధ్రా కార్యక్రమం ప్రతి నెలా ఒక భావన (కాన్సెప్ట్) తో నిర్వహిస్తున్నట్లు, అందులో భాగంగా ఏప్రియల్ నెల "స స" కార్యక్రమంలో "ఈ వెస్ట్ డిస్పోజల్ " కార్యక్రమం ను నిర్వహించుసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఏదో ఒక పంచాయతీ రాజ్ లేదా మున్సిపల్ కార్యాలయం యొక్క శానిటేషన్, డ్రైనేజ్ క్లీనింగ్ కార్యక్రమంలా కాకుండా ప్రజల్లో చైతన్యం కలిగించే కార్యక్రమం లా తీర్చి దిద్దుదాం అనే సంకల్పంతో కూడి ప్రజల భాగస్వామ్యం కలిగించే సామాజిక స్పృహ తో కూడి రూపొందించడం జరిగిందన్నారు. తక్కువ వ్యర్థాలు ఉండేలా, తిరిగి వినియోగించాలి, వ్యర్థాలు తగ్గించాలి అనే "ఆర్ ఆర్ ఆర్" కాన్సెప్ట్ తో కూడి కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే ఈ శనివారం ఈ వెస్ట్ మేనేజ్మెంట్ తో కూడిన కార్యక్రమానికి రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని పౌరులందరికీ విజ్ఞప్తి మీ కార్యాలయాలలో, గృహాలలో వృథాగా ఉన్న ఎలెక్ట్రానిక్ పరికరాలను మునిసిపల్, గ్రామ పంచాయతీలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వెస్ట్ సేకరణ కియోస్క్ ల వివరాలు తెలుసుకోవడం, అక్కడ వాటిని అందచేయాలన్నారు. తద్వారా ఈ వెస్ట్ (ఎలెక్ట్రానిక్ స్క్రాప్) వ్యర్థాలను సరియైన విధానంలో పారవేయడం సాధ్యం అవుతుందని జిల్లా కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. ఎలెక్ట్రానిక్ వ్యర్థాలు ఇష్టానుసారం బహిరంగ ప్రదేశాల్లో పారవేయడం వలన అవి భూమిలో, నీటిలో కలవడం వలన మనం ఎన్నో ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవలసి ఉంటుందన్నారు. వాటిని నివారించే క్రమంలో ఎలెక్ట్రానిక్ వ్యర్థాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, ఈ వెస్ట్ కియోస్కో లకు అందచేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి విజ్ఞప్తి చేశారు.ఏప్రియల్ 19 వ తేదీన జరిగే కార్యక్రమంలో ప్రజాప్రతినిధుల , ప్రజలందరి భాగస్వామ్యంతో "స్వర్ణ ఆంధ్ర - స్వ చ్ఛ ఆంధ్ర ప్రో గ్రాం" విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు.స్థానిక రాజమండ్రి రూరల్ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాల సముదాయం ఉన్న వై టి సి భవనంలో ఏప్రియల్ 19 శనివారం ఉదయం జిల్లా స్థాయి సా సా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలియ చేశారు.

# ఇసుక సరఫరా విధానం ఏజెన్సీస్ జవాబుదారీతనం కలిగి ఉండాలి







- ఐవిఆర్ఎస్ ద్వారా వినియోగదారుల నుంచి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నాం
- ఫిర్యాదుల పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి పెట్టాలి
- రానున్న వర్షాకాలం దృష్ట్యా 12 లక్షల మెట్రిక్
- టన్నుల ఇసుక స్టాక్ యార్డులలో అందుబాటులో ఉంచాలి
- జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి



రాజమండ్రి ఏప్రిల్ 18 మనం బ్యూరోరానున్న వర్షాకాలం దృష్ట్యా జిల్లాలో డెసిల్టేషన్, ఓపెన్ రిచెస్ , సెమీ మెకానైజ్డ్ పాయింట్స్ ద్వారా త్రవ్వకాలు చేపట్టి 12 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక ను 45 రోజులలోగా గుర్తించిన స్టాక్ యార్డులలో అందుబాటులో ఉండేలా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన "ప్రామాణిక కార్యాచరణ విధానం" అనుసరించి ఇసుక స్టాక్ పాయింట్ ద్వారా ఏజెన్సీస్ వినియోగదారులకు సరఫరా చేసే ఇసుక ధర విషయంలో హేతుబద్ధత తప్పనిసరిగా కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారుశుక్రవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఇసుక సరఫరా విధానం పై ఏజెన్సీస్ ప్రతినిధులతో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు , ఆర్డీవోలు ఆర్. కృష్ణ నాయక్ , రాణి సుస్మిత , జిల్లా మైన్స్ అధికారి డి ఫణి భూషణ్ రెడ్డి, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ ఈ - బీవీ గిరి లతో కలిసి కలెక్టరు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రానున్న వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా నిర్మాణాలకి ఎటువంటి ఆటంకం లేకుండా తీసుకునే చర్యలలో భాగంగా జిల్లాలో స్టాక్ యార్డులను గుర్తించి అక్కడ ఇసుక నిల్వలను ఏర్పాటు చెయ్యడం జరుగుతోందని తెలిపారు. ఇందు కోసం ప్రభుత్వం గుర్తించిన లేదా ఏజెన్సీస్ గుర్తించిన స్థలాలలో ఆయా స్టాక్ యార్డు లకు అనుమతి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఏజెన్సీస్ స్వయంగా స్టాక్ యార్డు లను నిర్వహించేందుకు ముందుకు వొస్తే ఆమేరకు అనుమతి ఇవ్వడం జరుగుతుందని, ఇందుకు సిద్దంగా ఉన్నారా అని కోరగా, స్వయంగా స్టాక్ యార్డు లను నిర్వహించేందుకు ఏజెన్సీస్ ప్రతినిధులు అంగీకారం తెలియ జేయడం జరిగింది.. రానున్న రెండు రోజులలో ఆమేరకు అంగీకారం, స్థలం వివరాలు వ్రాత పూర్వకంగా తెలియ చేయాలన్నారు. ఆయా భూములకు మార్గదర్శకాలు అనుసరించి అద్దె చెల్లించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలియ చేశారు. ఏజెన్సీస్ స్వయంగా స్టాక్ యార్డు లను నిర్వహించేందుకు ముందుకు వొస్తే అందుకు అనుగుణంగా ఎన్ఫోర్స్మెంట్, పర్యవేక్షణా వ్యవస్థ ఏర్పాటు చెయ్యడం ముఖ్యం అన్నారు. అదే ప్రభుత్వానికి అంద చేస్తే అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు.రిజర్వు చేయబడిన ఇసుక నిర్దిష్ట సోర్స్ పాయింట్ వద్ద కార్యకలాపాల ఖర్చు ఆధారంగా జిల్లా స్థాయి ఇసుక కమిటీ ద్వారా బేస్ రేటును నిర్ణయిస్తుందనీ , అంతకంటే ఎక్కువ ధరకు వినియోగదారునికి ఇసుక సరఫరా చేయడం ఉల్లంఘన కింద పరిగణన లోనికి తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ధర నిర్ణయించే క్రమం లో మాన్యువల్ రీచ్/ సెమీ-మెకనైజ్డ్ రీచ్/ డి-సిల్టేషన్ పాయింట్ ఆధారంగా ఏజెన్సీస్ గతంలో కోట్ చేసిన ధర ఆధారంగా ఉంటుందన్నారు. ఆయా రీచ్ పాయింట్స్ ఆధారంగా ధర భిన్నంగా ఉంటుందన్నారు. వినియోగదారులకు ఇసుకను సరఫరా చేసే తుది ధర బేస్ రేటును అనుసరించి నిర్ణయిస్తామని తెలిపారు. జియో మ్యాపింగ్ ఆధారంగా కాకుండా రీచ్ పాయింట్స్ నుంచి స్టాక్ యార్డు వరకు ఉన్న దూరాన్ని వాస్తవంగా నిర్ధారణ చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారుఇసుక సరఫరా విధానం లో రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. వివిధ మార్గాలలో ఏజెన్సీస్ పనితీరుపై ప్రజాభిప్రాయ సేకరణ ఐ వి ఆర్ ఎస్ ద్వారా చేపట్టడం జరుగుతున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ఏదైనా ఒక ఏజెన్సీస్ పై ఫిర్యాదులు వొస్తే వారే జవాబుదారీతనం కలిగి ఉండాలనీ స్పష్టం చేశారు. స్టాక్ పాయింట్ నిర్వహణ , అమ్మకాలు విషయంలో నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని కోరారు. ప్రజలకు, వినియోగదారులకు ఇబ్బందులూ లేకుండా ఏజెన్సీస్ సరఫరా విధానం లో చక్కటి పనితీరు చూపడం ముఖ్యం అన్నారు. రవాణా ఛార్జీలు నిర్ధారించే విషయంలో మధ్యస్థంగా ధర నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. ఫిర్యాదుల పరిష్కారం కోసం ఏజెన్సీస్ జవాబుదారీతనం కలిగి ఉండడం, అధికారులు అడిగే అంశాల పై తగిన వివరణ ఇవ్వడం తప్పనిసరి అన్నారు.